| Published Date: | 18 Jul 2018 | Publication: | Andhra Jyoti (Telugu) |
|---|---|---|---|
| Edition: | Hyderabad | Page No: | 20 |
| MAV/CCM: | 40012/14.29 | Circulation: | 110982 |

## ఆగస్టు ఒకటిన టీసీఎస్ఐటీవిజ్

హైదరాబాద్ సిటీ, జూలై 17 (ఆంధ్రజ్యోతి): ఐటీ సేవల కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) పాఠశాల విద్యార్థుల కోసం అతిపెద్ద టెక్నాలజీ క్విజ్ హైదరాబాద్ ఎడిషన్ టీసీఎస్ఐటీవిజ్-2018ను ఆగస్టు ఒకటిన బషీర్‌బాగ్‌లోని భారతీయ విద్యాభవన్ వద్ద నిర్వహించనుంది. ఈ పోటీలో పాల్గొనడానికి ఎలాంటి ప్రవేశ రుసుమూ అవసరం లేదు. సాంకేతిక వాతావరణం, వ్యాపారం, ప్రజలు, నూతన ధోరణులు, క్లౌడ్‌కంప్యూటింగ్, టెలికామ్, బయోమెట్రిక్, రోబోటిక్స్, వరల్డ్ ఆఫ్ ఇంటర్నెట్ వంటి విభిన్న అంశాల్లో ప్రశ్నలుంటాయని నిర్వాహకులు తెలిపారు. 8-12వ తరగతి చదివే విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనడానికి అర్హులు. ప్రతి ఇనిస్టిట్యూషన్ ఇద్దరు సభ్యుల బృందంతో గరిష్టంగా 10 టీమ్స్‌ను పంపించవచ్చు. ఎంట్రీలు ఈ నెల 25లోపు టీసీఎస్ఐటీవిజ్ కో ఆర్డినేటర్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ప్లాట్ నెం.1, సాఫ్ట్‌వేర్ యూనిట్స్ లేఔట్, మాదాపూర్, హైదరాబాద్ అడ్రెస్‌కు లేదాnimesh.varma@tcs.comమెయిల్ ఐడీకి పంపించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లోwww.tcsitwiz.comలో రిజిస్టర్ చేసుకోవచ్చు. మరిన్ని వివరాల్జీ 097053 91007 నెంబర్లను సంప్రదించవచ్చు.